౹౧

# ప్రభువైన యేసు పరిచర్యలోని చివరి వారము

**1. బేతనియ వద్ద అభిషేకము** (మత్తయి 26:6-13; మార్కు 14:1-11; యోహాను 12:1-8). - శుక్రవారం రాత్రికి ప్రభువు బేతనియకు చేరుకున్నారు. పస్కా పండుగకు వెళ్లే జనసమూహానికి ఆయనే ఆకర్షణ కేంద్రమైయుండి ఉండవచ్చు. పట్టణంలోని స్నేహితులతో వారు నివసించడానికిని లేదా కెద్రోను లోయలోను ఒలీవా కొండ చరియలలోను దేరాలు వేసికొని ఉండడానికిని దాటిపోతూ ఉంటే, తనకు గృహంగా ఆయన బాగుగా ఎరిగిన బేతనియను కోరుకున్నారు. ఎల్లప్పుడు ఆహ్వానితులైయున్న అతిథి, ఆయన యిప్పుడు ముమ్మారు ఆహ్వానించబడ్డారు. సబ్బాతు విశ్రాంతిలో గడిచి పోతుంది. అయితే ఆ రాత్రి కుష్ఠరోగియైయున్న సీమోను యింట భోజనం సిద్ధపరచబడింది. మరియ, మార్త, లాజరు అనేవారంతా అక్కడున్నారు, ఒకని ప్రాణాన్ని తిరిగి యిచ్చినందుకు ఒకరితో నొకరు తిరిగి సహవాసం చేయగలిగినందుకు వారు ఆనందిస్తున్నారు. వారు ఆయనకు ఎంతో ఋణపడియున్నారు. అయితే సాధారణమైన, ముతక పద్ధతిలో తన కృతజ్ఞతను తెలుపుకోలేని స్థితిలో నిలిచిపోయింది. ప్రభువు వదనాన్ని వీక్షించుచూ, కృపగల ఆయన మాటలను ఆలకించుచూ, ఆమె నిలువలేక లేచివెళ్లి మిక్కిలి విలువగల అత్తరు బుడ్డిని తెచ్చి మొదట ఆయన తలమీదను, తరువాత బల్లయొద్ద ఆయన కాళ్లు చాపుకొని యుండగా ఆయన పాదముల మీదను దాని పూసెను. "వ్యర్థము" చేసినట్టు విమర్శించే ఆత్మలు నేడున్నట్టే ఆనాడు కూడా ఉన్నాయి; అయితే ఆ పనిని ప్రోత్సహించిన ప్రేమ ప్రభువునకు (వెల కట్టలేని) అమూల్యమైన విలువగా ఉంది. "ఈమె జోలికి పోకుడి; ఈమెను ఎందుకు తొందరపెట్టుచున్నారు; ఈమె నా యెడల మంచి కార్యము చేసెను" అని ప్రభువన్నారు.[1]

**2. ఆదివారం: విజయోత్సవంతో ప్రవేశం** (మత్తయి 21:1-17). - పాలస్తీనా అంతటినుండియు, సామ్రాజ్యమంతటినుండియు పస్కా వారానికి యెరూషలేమునకు చేరుకున్న జనసమూహాలలో అనేకులు ఆయన మాటలు విన్నవారున్నారు, ఎక్కువ మంది ఆయన్ను గూర్చి విన్నవారున్నారు. పెరియాలోని పరిచర్య, లాజరును బ్రతికించిన సమాచారము ఒకవైపు ఆయనపై అభిమానాన్ని వెలిగిస్తుండగా, ద్వేషమనే మంట మరోవైపు రగులుకొంటుంది. ముగింపు సమీపమైయుంది; తప్పని సరియైన సంఘర్షణను యికపైన ప్రభువైన యేసు నెట్టివేయడానికి పూనుకోలేదు కాని మెస్సీయా యొక్క బహిరంగమైన

ప్రదర్శనకు ఆయన తన్ను అప్పగించుకున్నారు. కాని గాడిద పిల్లను ఆయన ఏర్పరచుకొనడం ద్వారా ఆయన ఏలుబడి ఎలాటిదైయుంటుందో సూచించారు. యుద్ధానికి గురుతైయున్న గుర్రానికి బదులుగా సమాధానానికి గురుతుగా ఉన్న గాడిద పిల్లను ఆయన కోరుకున్నాడు. ఒలీవకొండ శిఖరాన ఆయన చేరుకొనగా, బేతనియనుండి వచ్చిన జనసమూహంతో, పట్టణంనుండి వచ్చిన జన సమూహం కలిసికొన్నది; మరియు హోసన్నా ధ్వనులతోను, విజయోత్సవపు ప్రదర్శనలతోను ఆయన యెరూషలేముకు నడిపింపబడ్డారు. పట్టణమంతా చెలరేగింది, సంఘర్షణతో కూడిన ఉద్వేగాలతో అది కేవలం అధికారమునకు లోబడియున్న ప్రదర్శన మాత్రమే. తాను ఒలీవకొండనుండి తన కన్నులలో పడుతున్న దేనికొరకు విలపించారో ఆ యెరూషలేము నిరుత్సాహంతో దూరంగా నిలిచింది లేక బహిరంగంగా విమర్శించింది. తన ప్రభువును ఆమె కూడ స్వీకరించియుంటే ఏమి జరిగియుండేది? అని ఒకడు అడుగక మానలేడు. మనం జవాబు చెప్పలేం. ఆయన్ను నిరాకరించడమే తుది నిర్ణయమైయున్నట్టు మాత్రమే మనకు తెలుసు. తాము నిరీక్షించినట్టు మెస్సీయాకు సంబంధించిన ప్రదర్శన ఆయన జరుపనందుకు ఉత్సాహభరితులైన శిష్యులు నిస్సందేహంగా నిరాశపడ్డారు; దేవాలయంలోని ప్రతిదాన్ని సర్వే చేసి, రాత్రికి ఆయన బేతనియ చేరుకున్నారు.

**3. సోమవారం: కాపుకాయని అంజూరపు చెట్టు; దేవాలయాన్ని రెండవ మారు శుద్ధీకరించడం** (మత్తయి 21:12, 13, 18,19; మార్కు 11:12–18). – ఉదయాన పట్టణానికి వెళ్లుతూ ఉండగా, ఒకదానియందే అద్భుతమును, ఉపమానమును కలిసియున్న ఒక అద్భుతాన్ని ఆయన చేశారు. అసాధారణమైన ఆకులు కలిగి యుండడంవలన అసాధారణమైన ఫలాలుంటాయన్నట్టు కాపులేని అంజూరపు చెట్టు బడాయికొట్టుతుంది. ప్రభువు నోటనుండి వచ్చిన మాటవలన అది నశించిపోయింది: కృత్రిమమైన పట్టణానికిని, జాతికిని అది గురుతుగా ఉంది లేక దాని కృత్రిమ జీవితానికిని గురుతైయుంది, దాని నాశనము నాశనమే. దాన్ని దాటి వెళ్లుతూ, ప్రభువు దేవాలయంలో ప్రవేశించారు. ఆదివారపు సర్వేకు ఫలితంగా, తొలి పస్కాపండుగ సమయంలో దాని శుద్ధీకరించినట్టు యిప్పుడును చేశారు. ఫిలిప్పు ఆంద్రెయలు ప్రభువు వద్దకు తోడుకొని వచ్చిన గ్రీసుదేశపు ప్రతినిధులను గూర్చిన సందేశాన్ని యోహాను భద్రపరచాడు (యోహాను 12:20–33). ఆయన సిలువపై ఎత్తబడినప్పుడు సమస్త దేశ జనులను తనవైపుకు ఆకర్షించుకునే సమయాన్ని ఆయన ముందుగా చూచారు. త్యాగం చేయడానికి ఆయన ఆత్మ క్రుంగియుంది; అయితే "గోధుమ గింజ భూమిలోపడి చావకుండినయెడల అది ఒంటరిగానే ఉండును ..." (యోహాను 12:24). ఆ విధంగా, ప్రభువైన యేసు తన రాజ్య స్వభావాన్ని ముందు పెట్టడానికి ప్రతి సందర్భాన్ని తీసికొంటున్నారు. ఆయన కావాలని కోరుకున్నట్టయితే, ఒక దినంలోనే రాజకీయమైన తిరుగుబాటు తెచ్చియుండేవారే,[2] భౌతికమైన సామ్రాజ్యాన్ని స్థాపించియుండేవారే, అయితే ఆ ప్రశ్న ఎన్నడో తీర్మానమయ్యింది మనిషియొక్క కిరీటం, తనది కూడా సిలువ మార్గంలోనే రావాలి.

**4. మంగళవారం: ప్రశ్నల దినం** (మత్తయి 21:23–25:46). – ప్రభువైన యేసు యొక్క బహిరంగ పరిచర్యలో యిప్పుడు మన కడపటి అతి గొప్ప దినానికి వచ్చి

చేరుకున్నాం. ప్రజల మధ్య ఆయనకున్న మంచి పేరు చెరపడానికిగాను దేవాలయంలో ప్రశ్నల సముదాయం చిత్రించబడ్డాయి: (1) సెన్‌హెడ్రిన్ కమిటీలోనుండి ఆయన అధికారాన్ని గూర్చి; (2) పరిసయ్యులచే పన్నిచ్చుటను గూర్చి; (3) సద్దూకయ్యులచే పునరుత్థానాన్ని గూర్చి; (4) తిరిగి పరిసయ్యులచే గొప్ప ఆజ్ఞను గూర్చి; (5) ప్రభువైన యేసు తానే క్రీస్తును గూర్చి. ప్రభువు తన అసమాన జవాబులలోనికి తన ఉపమానములలో మూడింటిని: అంటే, ఇద్దరు కుమారులు, దుష్టులైన కాపులు, రాజు కుమారుని వివాహపు విందు. అప్పుడు, తన విరోధులవైపు తిరిగి, జీవిత కాలమంతా నిలిచే విమర్శను ఆయన వారిమీద కురిపించారు "అయ్యో వేషధారులైన శాస్త్రులారా పరిసయ్యులారా" (మత్తయి 23:13, 14, 15, 23, 25, 27, 29) అంటూ దట్టంగాను, వేడిగాను ఏడంతల పిడుగులు వారి మీదపడ్డాయి. అది వారికి తగిందే; అయితే అది మరణకరమైనట్టిదని ప్రభువుకు తెలిసి యుండాలి. అందువలన ఆయన ఏలాటి కనికరమును వారియొద్దనుండి ఎదురు చూడలేదు. యేసు దేవాలయాన్ని శాశ్వతంగా వదలిపోతూ, ఒక విధవరాలి రెండు కాసులను మెచ్చుకున్నారు. ఈ రమ్యమైన సంఘటన మంచుకొండ కౌగిటిలో ఊదారంగు ఉబికినట్టుంది.

తన పన్నిద్దరితో కూడా వెళ్లిపోయి, పట్టణపు దేవాలయము తట్టు ముఖం పెట్టి ఆయన ఒలీవకొండ చరియన కూర్చుండియున్నారు. ఆ దేవాలయపు గొప్ప రాళ్లను గూర్చి (మాట్లాడిన) ప్రశంసించిన తన శిష్యులకు జవాబిస్తూ యెరూషలేము నాశనమును గూర్చియు, ఆయన రెండవ రాకడను గూర్చియు చర్చించారు. దానంతటికి పాఠాలు, "మెలకువగా ఉండుడి; సిద్ధముగా ఉండుడి; మీ అవకాశాలను సద్వినియోగం చేసికోండి." వీటిని పదిమంది కన్యకలు, తలాంతులు అనే ఉపమానాలచే ఆయన ఆచరణలోనికి తెచ్చారు. ఆ మీదట మత్తయి 25లో దాఖలు చేయబడిన తీర్పుయొక్క రూపచిత్రము వస్తుంది.

ఈ విధంగా ప్రభువు యొక్క బహిరంగ పరిచర్య మహా గొప్ప ముగింపుకు వస్తుంది. ఉపదేశంలోను సంఘటనలోను అతి సంపూర్ణమైనదియు, వివిధమైనదియునైయుంది. తన శిష్యులతో కొద్ది నిమిషాలు నడిచి, బేతనియ యొక్క సరిహద్దులో మరొకమారు ప్రభువు విశ్రమించారు.

అయితే ఆయన శత్రువులు; తమ దినాన్ని అలాగు ముగించలేదు. వారి రహస్య సమావేశంలో మొదట ఆయన చావాలని, రెండవదిగా, ఆయన మరణము పండుగలో ఉండకూడదని; ఎందుకంటే, వారు వేషధారులైయున్నందున భయపడినవారై, తనకు స్నేహంగా ఉన్న జనసమూహం ఎదుట ఆయనను పట్టుకొనుటకు[3] సాహసించక పోయారు.

మరియు ఇప్పుడు చరిత్రయొక్క రహస్యమైన సంఘటనను కలిసికొంటాం. సరియైన సమయానికి, పన్నెండు మంది శిష్యులలో ఒకడైన యూదా, ఆయన తిరిగే స్థలాలు, విశ్రమ స్థానాలు ఎరిగిన వాడే-డబ్బుకొరకు తన యజమానుని అప్పగిస్తానని ముందుకు వచ్చాడు. ధనాపేక్షయే దాని వెనుకనున్న కారణమని ఆ సంఘటనను వివరించిన రచనలు స్పష్టంగా సూచిస్తున్నాయి (మత్తయి 26:14, 15; మార్కు 14:10, 11; లూకా 22:3-5లను యోహాను 12:4-6లతో పోల్చి చూడు). ప్రేమ సమర్పణయందు తప్పు పట్టే వాడే తన యజమానుని ముప్పది వెండి నాణ్యాలకు అమ్మివేశాడు, మరియు కృతజ్ఞతతో

సమర్పించిన దానిలో అది కేవలం మూడవ వంతు మాత్రమే.

**5. బుధవారం: తుఫానుకు ముందు నెమ్మది.** – బుధవారపు సంఘటనలు రికార్డు చేసినట్టులేదు. ఆ దృశ్యాలను ఊహించుకునేలా విడిచి పెట్టబడ్డాయి – పట్టణమంతా కనిపెట్టియుండడం, ఆయన దేవాలయానికి ఎందుకు రాలేదోయని ఆశ్చర్యపోవడం; ఆయన మాటలు వినాలనుకొన్న జనులు ఆకలిగొని యుండడం, అధికారులు ఆయన రక్తం కొరకు దప్పికగొనియుండడం లాంటివి జరిగియుండవచ్చు. అయితే ఆయన పని జరిగించబడింది. బేతనియలో ఏకాంతంగా ఆయన తన శిష్యులతో మాట్లాడి యుండవచ్చు; ఆ దినం విశ్రాంతి తీసికొనడంలోనో, సిద్ధపాటు ప్రార్థనలోనో ఆఖరి దృశ్యాల కొరకు గడిపియుండవచ్చు. మనకు తెలియదు, రహస్యమనే ముసుగు ఆ దినంపై కమ్మియుంది. "ఆ రాత్రి భూమిమీద చివరిగా పరుండియున్నారు. గురువారం మరెన్నడు నిదురించ కుండేలా మేల్కొన్నారు."

**6. గురువారం: కడరాత్రి భోజనం** (మత్తయి 26:17-35; యోహాను 13:1-17). – పస్కా భోజనాన్ని సిద్ధపరచుటకొరకై గురువారం ఏదో ఒక సమయంలో ప్రభువు తన శిష్యులలో యిద్దరిని పట్టణంలోనికి పంపారు. ఆ రాత్రి మరోసారి తన పన్నిద్దరితో భోజనమునకై ఆయన కూర్చున్నారు; అప్పటికి యూదా యింకా వారితోనే ఉన్నాడు – కన్పించడంలోనేమో శిష్యుడు; అంతరంగములోనేమో, తానొక ద్రోహి, గూఢాచారి. వారి వారి సీటుల్లో కూర్చున్నప్పుడే ప్రధానత్వాన్ని గూర్చిన వివాదం జరిగి మేఘం కమ్మినట్లుంది. రమ్యమైన విధానంలో, యోగ్యంగా, అయినా అనుకరించడానికి కష్టమైనా, వారి ఆకాంక్షలను ప్రభువు గద్దించారు. బల్లవద్దనుండి లేచి, ఒక సామాన్యుడైన దాసునివలె వారి పాదములు కడిగారు; అప్పుడు సిగ్గుపోయిన తన శిష్యులవైపు తిరిగి దీనత్వము, సేవ అనే పాఠాన్ని నేర్పించారు. "మీలో ఒకడు నన్ను అప్పగింప బోతున్నాడు" (మత్తయి 26:21; మార్కు 14:18; లూకా 22:21; యోహాను 13:21) అని ఆయన అన్నమాటలతో మేఘాల చీకటి అధికమయ్యింది. ఏదో స్నేహ సంబంధమైన పనికి అన్నట్టు త్వరలోనే యూదా వెళ్లిపోయాడు; శిష్యులు అలాగే భావించారు; తన చీకటి పన్నాగాన్ని నెరవేర్చు కొనడానికేనని ప్రభువుకు తెలుసు. తన్ను అందరు విడిచి వెళ్లతారనిన్నీ, తనయందు తనకు నమ్మికయున్న పేతురు ఆయనను ఎరుగనని అనబోతాడని ప్రభువు వారికి బయలు పరిచారు. అప్పుడు మేఘాలు పైకిలేచాయి. అప్పుడు ప్రభువు తన జ్ఞాపకార్థ భోజనాన్ని స్థాపించుతూ, యోహాను 14-16లో దాఖలు చేయబడ్డ సాటిలేని చర్చను చేస్తారు. ఆ సంభాషణ అంతటిని నిజమైన ప్రభువు ప్రార్థనతో (యోహాను 17) ఆయన ముగిస్తారు. ఆ ప్రార్థనలో తన వెంటనున్న శిష్యులు – వారి వాక్యంవలన తనయందు విశ్వాస ముంచేవారు, లోకము చేర్చబడ్డాయి. గనుక ప్రేమతో కూడిన చర్చలోను, లోకమంతటిని ఆలింగనము చేసిన ప్రార్థనలోను దాదాపు మధ్యరాత్రివరకు రోజు గతించిపోయింది. ఆ గదిలోనుండి వెన్నెల వెలుగులోనికి వెళ్లుతూ, ప్రభువైన యేసు పట్టణాన్ని తన వెనుక విడిచిపెట్టి బేతనియ దిశగుండ తన శిష్యులతో కూడ నడిచి వెళ్లారు.

**7. గెత్సేమనే** (మత్తయి 26:36-46). – కిద్రోనువాగు తూర్పు అంచున ఒలీవ కొండ యొక్క అడుగు భాగమున గెత్సేమనే అనబడిన ఒక తోట (నూనె తీసేది) ఉండేది.

ప్రభువుకు అది యిష్టమయిన చోటు. ఒలీవ చెట్ల నీడను ప్రవేశించి, తక్కిన వారిని అక్కడ నిలిపి, తాను కోరుకున్న ముగ్గురిని వెంటబెట్టుకొని ఆయన ప్రార్థనకై వెళ్లారు. కొద్ది దూరంలో ఆ ముగ్గురుని విడిచి, యింకా ముందుకు వెళ్లి ముందుకు వంగి తన ముఖం మీద పడి "చెప్పశక్యము కాని ఆవేదనలోపడి" (మార్కు 14:33; మత్తయి 26:37ను కూడా చూడు); "దుఃఖపడుటకును" "చింతాక్రాంతుడగుటకును" (మార్కు 14:33; మత్తయి 26:37ను కూడా చూడు) మొదలుపెట్టెను. "మరణమగునంతగా నా ప్రాణము దుఃఖములో మునిగి యున్నది" (మత్తయి 26:38; మార్కు 14:34) అని ప్రభువు అన్నారు. "ఆయన చెమట, నేలపడుచున్న గొప్ప రక్త బిందువువలె ఆయెను" (లూకా 22:44). ముమ్మారు తన పెదవులనుండి – "తండ్రీ, నీ చిత్తమైతే ఈ గిన్నె నా యొద్దనుండి తొలగించుము అయినను నా యిష్టముకాదు నీ చిత్తమే సిద్ధింపనిమ్ము" (మత్తయి 26:39, 42, 44; మార్కు 14:36, 39, 41; లూకా 22:42–46లను కూడా చూడు) ఓడింపబడిన పలుకులు వచ్చాయి. ఆ మూడు సార్లు కూడా ఆ ముగ్గరుని ఆయన చూడ వెళ్లారు, వారు నిద్రిస్తునే ఉన్నారు. దానంతటికి అర్థమేమి? తన ముఖంమీదికి వచ్చిన రక్తపు చెమట, వేదనతో చేసిన విలాపము తన భౌతిక మరణ భయంచేత కలిగిందా? అలాగైయుంటే స్వార్టాదేశపు యుద్ధ శూరులకంటే ఆయనకు తక్కువ వీరత్వముందన్న మాట. సిలువ మీద చంపబడిన ఘోరమైన నేరస్థులకంటే తక్కువైన ధైర్యము ఆయన కున్నదన్న మాట. ఇంతవరకు మనం వెంబడించిన మహిమాయుక్తమైన మానవత్వం కడకు యింత ధైన్యమైన స్థితికి దిగజారిందంటవా? ఇంతకంటే అతి బలీయమైన దుఃఖం కదా ఆయనను నేలకు దించుతుంది – అనంతముగానున్న లోక పాప భారము, దుఃఖ భారము కదా? ఈ దృశ్యం అల్పంగా ఆలోచించడానికి పవిత్రతయందు బహుగా సున్నితమైనది. గతంలో తనపైబడిన ప్రతిదానిపై ఆయన విజయుడైయున్నట్టు, "భయభక్తులుగలవాడైనందున ఆయన అంగీకరింపబడెను" (హెబ్రీ. 5:7); "అప్పుడు పరలోకమునుండి యొక దేవదూత ఆయనకు కనబడి ఆయనను బలపరచెను" (లూకా 22:43).

---

సూచనలు

[1]ఈ నూనె అంటడాన్ని లూకా 7లోని దానితో తారుమారు చేయకూడదు. ప్రభువు యొక్క పరిచర్యలో అది మొదటిది, యిది కడపటిది; అది సీమోను అను పరిసయ్యుని యింట జరిగినది; యిది కుష్ఠరోగియైన సీమోను యింట జరిగింది; అది (పాపాత్మురాలైన) స్త్రీ పేరు చెప్పబడని స్త్రీవలన జరిగింది; యిది ఆత్మసంబంధమైన హృదయముగల మరియవలన జరిగింది; దానిలో స్త్రీ యొక్క శీలమందు సీమోను తప్పుపట్టాడు; యిందులో, వ్యర్థం చేసినట్టు యూదా తప్పుపట్టాడు. [2]"జరిగించాడని" డీన్ అన్నాడు. [3]Dean had "durst."